సంపుటి :02 సంచిక :66 పేజీలు :06
వెల ₹5
అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people
గురువారం 24, ఏప్రిల్ 2025

ఉష్ణోగ్రతలు
కనిష్ఠం : 27
గరిష్ఠం : 40

## రజతోత్సవ సభను జయప్రదం చేయండి



- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- ఎల్కతుర్తిలోని సభ ఏర్పాట్లు పరిశీలన
- భద్రకాళీ ఆలయంలో ప్రత్యేక పూజలు

05

## బ్రహ్మోత్సవాలకు వేళాయే..

- ఈనెల 29 నుంచి భద్రకాళి ఆలయంలో బ్రహ్మోత్సవాలు
- వచ్చే నెల 10 వరకు అత్యంత వైభవంగా నిర్వహణ
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత

05


# కర్రెగుట్ట వార్



ఛత్తీస్‌గఢ్ చరిత్రలో అతిపెద్ద యాంటీ నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోంది. బీజాపూర్ అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు, అగ్రనేతలు ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపడుతున్నాయి. దాదాపు వెయ్యి మంది మావోయిస్టులను సుమారు 20వేల మంది భద్రతా సిబ్బంది చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు బీజాపూర్ జిల్లా ధర్మతాళ్లగూడ అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఘటనా స్థలం నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. గతంలో ఎన్నడూ లేనంత భారీ స్థాయిలో కూంబింగ్ చేపడుతుండటంతో కర్రెగుట్టలనుంచి ఎప్పుడు ఎలాంటి సమాచారం బయటకు వస్తుందో అన్న ఉత్కంఠ నెలకొంది. - అక్షరదర్బార్, ములుగు

వెయ్యి మంది మావోయిస్టులు.. 20 వేల బలగాలు !
కాల్పులతో దద్దరిల్లుతున్న కర్రెగుట్టలు
బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్
ఆరుగురు మావోయిస్టులు మృతి

05



- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం !
- భారీగా ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం
- అగ్రనేతలే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్
- హెలికాప్టర్లు, డ్రోన్ల సాయంతో జల్లెడ
- దండకారణ్యంలో పలు గ్రామాలకు రాకపోకల నిలిపివేత
- తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో యుద్ధమేఘాలు

కర్రెగుట్ట ఆపరేషన్‌లో

## తెలంగాణ ప్రమేయం లేదు

- కూంబింగ్‌లో ఛత్తీస్ గఢ్, కేంద్ర పారామిలటరీ బలగాలు
- ఈ ఏడాది 250 మంది మావోయిస్టుల లొంగుబాటు
- రాష్ట్రం నుంచి అండర్ గ్రౌండ్‌లో ఇంకా 95 మంది
- మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి

03



## మావోయిస్టుల లొంగుబాటు

- ఓవైపు తీవ్ర నిర్బంధం.. మరోవైపు అనారోగ్య సమస్యలు
- ఆపరేషన్ కగార్ దెబ్బతో అంతర్మథనం
- జన జీవనంలోకి దళ సభ్యులు, పలువురు అగ్రనేతలు
- గత నెలలో ములుగు ఎస్పీ ఎదుట లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు కటకం సుదర్శన్ భార్య పద్మ
- కడారి సత్యనారాయణ ప్రొటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ వంజెం కేషా..
- ఇవాళ వరంగల్‌లో ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి ఎదుట మరో 14 మంది..
- జిల్లా పోలీసుల ఎదుట 8 నెలల్లో 66 మంది సరెండర్..

03



## రైస్ మిల్లుల్లో ధాన్యం ఉన్నట్టేనా!

- 31 రైస్ మిల్లులకు 1.04,209 టన్నుల 2024- 25 ఖరీఫ్ ధాన్యం
- సర్కారుకు డెలివరీ చేయాల్సిన సీఎంఆర్ 69,820 టన్నులు
- సీఎంఆర్ డెలివరీ చేయటానికి తుది గడువు మే 31

02

- ఇప్పటివరకు 55 శాతం 31,206 టన్నుల సీఎంఆర్ మాత్రమే డెలివరీ
- 18 రైస్ మిల్లులు కేవలం 14 నుంచి 50 శాతం లోపే సీఎంఆర్ డెలివరీ
- తాజాగా మిల్లులకు రబీ ధాన్యం కేటాయించే పనిలో అధికారులు
- భూపాలపల్లి జిల్లాలో ఇదీ పరిస్థితి

రైస్ మిల్లర్లు కొందరు నిర్దేశిత లక్ష్యం మేరకు ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ చేయడం లేదు. ప్రతి సీజన్ మాదిరిగానే 2024- 25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కూడా ఇదే జరుగుతుంది. గడువు సమీపిస్తున్నప్పటికీ సీఎంఆర్ డెలివరీ చేయటంలో రైస్ మిల్లర్లు కొందరు లక్ష్యానికి దూరంగా ఉన్నారు. భూపాలపల్లి జిల్లాలో 2024- 25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైస్ మిల్లర్లు 69,820 టన్నుల (2408 ఏసీకే)ల సీఎంఆర్ డెలివరీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 55 శాతం అంటే 31,206 టన్ను(1076 ఏసీకే)ల సీఎంఆర్ మాత్రమే రైస్ మిల్లర్లు డెలివరీ చేశారు.

- అక్షరదర్బార్, హనుమకొండ

# భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్

- మొదటిసారి కార్సినోమా సర్జరీ విజయవంతం
- పరికరాలు అందజేసిన ఎమ్మెల్యే, కలెక్టర్ కు కృతజ్ఞతలు
- ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆస్పత్రిలో గురువారం అరుదైన ఆపరేషన్ విజయవంతమైంది. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య బృందం లెఫ్ట్ బ్రెస్ట్ కార్సినోమా(క్యాన్సర్)లో మత్తుమందుతో కూడిన జనరల్ సర్జరీ మొట్టమొదటిసారి విజయవంతమైందని డాక్టర్ నవీన్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. సుభాష్ కాలనీకి చెందిన అల్లూరి రాధ (60) కి విజయవంతంగా ఆపరేషన్ చేసినట్లు తెలిపారు. సీఎస్ఆర్ పథకం కింద పరికరాలు అందించినందుకు కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు సూపరింటెండెంట్ నవీన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. రొమ్ము క్యాన్సర్‌తో బాధపడే వారు ఆసుపత్రిలో సంప్రదిస్తే వారికి ఆపరేషన్ చేస్తామని నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్య బృందాన్ని అభినందించారు. ఆపరేషన్ లో జనరల్ సర్జన్ ప్రొఫెసర్, హెచ్ఓడి డాక్టర్ రఘు,, అనస్థీషియా ప్రొఫెసర్ అండ్ హెచ్ ఓ డి డాక్టర్ నాగార్జున రెడ్డి, జనరల్ సర్జన్ అసిస్టెంట్ డాక్టర్లు శ్రీకాంత్, కీర్తి స్వరూప్,అక్షిత శ్రీవాణి,దివ్య, ఓటి అసిస్టెంట్ బిక్షపతి గౌడ్,హెడ్ సిస్టర్ జ్యోతి,నర్సింగ్ ఆఫీసర్స్ యమున ప్రీతి,కృష్ణ,ప్రణయ సునీత, రాధికా సుప్రియ తదితరులు పాల్గొన్నారు.





## భూభారతితో సమస్యల పరిష్కారం

- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య
- కమలాపూర్‌లో అవగాహన సదస్సు

అక్షరదర్బార్, హనుమకొండ: భూభారతి చట్టం ద్వారా వివిధ రకాల భూసమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాలులో భూభారతి చట్టం-రైతుల చుట్టం కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ .. భూభారతి చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. రికార్డుల్లో తప్పులను తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిల్లో సవరించుకునే అవకాశాన్ని భూభారతి చట్టం కల్పించిందన్నారు. సాదా బైనామా దరఖాస్తులపై ఆర్డీవో విచారించి, పంచనామా చేసిన అనంతరం పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. 30 రోజుల్లో తహసిల్దార్ విరాసత్ చేయాలని చట్టంలో ఉందన్నారు.

### ఇంటర్ విద్యార్థులకు అభినందన

ఇటీవల వెలువడిన ఇంటర్ వార్షిక ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన జిల్లాలోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులను హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య గురువారం అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి జిల్లాకు మంచి పేరును తీసుకువచ్చారని అన్నారు.




## ఎమ్మెల్యేకు బెదిరింపులు

- రూ. 5 కోట్లు డిమాండ్
- పోలీసులకు తోట లక్ష్మీకాంతరావు ఫిర్యాదు
- నిందితుడు యూట్యూబర్ శ్యామ్ అరెస్ట్ ..

అక్షరదర్బార్, హైదరాబాద్: ఎమ్మెల్యేపై బెదిరింపులకు పాల్పడిన ఘటనలో యూట్యూబర్ శ్యామ్ అరెస్ట్ అయ్యాడు. రాజేంద్ర నగర్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యూట్యూబర్ శ్యామ్ జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుపై బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. దాదాపు 5 కోట్ల రూపాయలు డిమాండ్ చేసినట్లు సమాచారం. బండ్లగూడ మ్యాపిల్ టౌన్‌లో ఉంటున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు.. రాజేంద్ర నగర్ పోలీసులను ఆశ్రయించారు. యూట్యూబర్ శ్యామ్‌పై ఫిర్యాదు చేశారు. పోలీసులు శ్యామ్‌పై ఎక్స్‌టార్షన్ కేసు నమోదు చేశారు. అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. శ్యామ్‌తో పాటు ఓ మహిళను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా, శ్యామ్‌ను కోర్టులో హాజరుపరిచారు.



## రైస్ మిల్లుల్లో ధాన్యం ఉన్నట్టేనా!

- 31 రైస్ మిల్లులకు 1.04,209 టన్నుల 2024- 25 ఖరీఫ్ ధాన్యం
- సర్కారుకు డెలివరీ చేయాల్సిన సీఎంఆర్ 69,820 టన్నులు
- సీఎంఆర్ డెలివరీ చేయటానికి తుది గడువు మే 31
- ఇప్పటివరకు 55 శాతం 31,206 టన్నుల సీఎంఆర్ మాత్రమే డెలివరీ
- 18 రైస్ మిల్లులు కేవలం 14 నుంచి 50 శాతం లోపే సీఎంఆర్ డెలివరీ
- తాజాగా మిల్లులకు రబీ ధాన్యం కేటాయించే పనిలో అధికారులు
- భూపాలపల్లి జిల్లాలో ఇదీ పరిస్థితి

అక్షరదర్బార్, హనుమకొండ

రైస్ మిల్లర్లు కొందరు నిర్దేశిత లక్ష్యం మేరకు ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ చేయడం లేదు. ప్రతి సీజన్ మాదిరిగానే 2024- 25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కూడా ఇదే జరుగుతుంది. గడువు సమీపిస్తున్నప్పటికీ సీఎంఆర్ డెలివరీ చేయటంలో రైస్ మిల్లర్లు కొందరు లక్ష్యానికి దూరంగా ఉన్నారు. భూపాలపల్లి జిల్లాలో 2024- 25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైస్ మిల్లర్లు 69,820 టన్ను (2408 ఏసీకే)ల సీఎంఆర్ డెలివరీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 55 శాతం అంటే 31,206 టన్ను(1076 ఏసీకే)ల సీఎంఆర్ మాత్రమే రైస్ మిల్లర్లు డెలివరీ చేశారు. ఈ జిల్లాలో 31 బాయిల్డ్, రా రైస్ మిల్లులు ఉండగా వీటిలో 18 రైస్ మిల్లుల నుంచి సీఎంఆర్ డెలివరీ శాతం యాభై లోపేచే ఉంది. ఒక రైస్ మిల్లర్ కేవలం 14.82, మరో రైస్ మిల్లర్ 17.55, ఇంకో రైస్ మిల్లర్ 20.39 శాతం మాత్రమే సీఎంఆర్ డెలివరీ చేశారు. నిర్దేశిత గడువు మే నెలాఖరుతో ముగిసిపోనున్న నేపథ్యంలో చాలా తక్కువ శాతం సీఎంఆర్ డెలివరీ చేసిన రైస్ మిల్లుల్లో ప్రభుత్వం కేటాయించిన ఖరీఫ్ ధాన్యం ఉన్నట్టేనా అనే చర్చ తెరపైకి వచ్చింది.

### - 31 రైస్ మిల్లులు

భూపాలపల్లి జిల్లాలో 31 రైస్ మిల్లులు ఉన్నాయి. వీటిలో బాయిల్డ్ రైస్ మిల్లులు 7, ఆ రైస్ మిల్లులు 24. ఈ 31 రైస్ మిల్లులకు ప్రభుత్వం కొద్ది నెలల క్రితం 2024- 25 ఖరీఫ్ ధాన్యాన్ని 1, 04,209 టన్నులు కేటాయించింది. ఈ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి మే 31 వ తేదీ లోపు సదరు రైసు మిల్లుల యజమానులు 69,820 టన్ను (2408 ఏసీకే)ల సీఎంఆర్ డెలివరీ చేయాల్సి ఉంది. ఇందులో ఏడు బాయిల్డ్ రైస్ మిల్లులు 29994 టన్ను(1035) ఏసీకేలు, 24 రా రైస్ మిల్లులు 39,825 టన్ను (1373 ఏసీకే)ల సీఎంఆర్ డెలివరీ చేయాల్సి ఉంది. గత ఫిబ్రవరిలో ఖరీఫ్ సీఎంఆర్ డెలివరీ చేయడం మొదలైంది. 100 శాతం డెలివరీ చేయాల్సిన నిర్దేశిత గడువు సమీపిస్తున్నప్పటికీ ఈ జిల్లాలోని 31 రైస్ మిల్లుల నుంచి ఇప్పటివరకు 55.31 శాతం అంటే 31,206 టన్ను(1076 ఏసీకే)ల సీఎంఆర్ మాత్రమే డెలివరీ జరిగింది. తాజాగా రబీ సీజన్ కు సంబంధించి రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు జరిపేందుకు పౌరసరఫరాల శాఖ, సంస్థ అధికారులు సిద్ధమైన తరుణంలో 2024- 25 ఖరీఫ్ సీజన్ సీఎంఆర్ డెలివరీ తీరు స్థానికంగా చర్చనీయాంశమైంది.

### - తక్కువ డెలివరీ మిల్లులే ఎక్కువ-

జిల్లాలో 31 రైస్ మిల్లులు ఉంటే 50 శాతం కంటే తక్కువగా సీఎంఆర్ డెలివరీ చేసిన రైస్ మిల్లులు 18 ఉండటం గమనార్హం. ఒక బాయిల్డ్ రైస్ మిల్లర్ 74 ఏసీకేల సీఎంఆర్ డెలివరీ చేయాల్సి ఉండగా కేవలం 11 మాత్రమే అంటే 14 శాతం మాత్రమే సీఎంఆర్ డెలివరీ చేశారు. మరో రెండు బాయిల్డ్ రైస్ మిల్లుల యజమానులు కూడా 47 శాతం లోపే సీఎంఆర్ డెలివరీ చేశారు. 24 రా రైస్ మిల్లుల్లో 15 మిల్లుల నిర్వహకులు 50 శాతం లోపే సీఎంఆర్ డెలివరీ చేశారు. వీరిలో ఒక రైస్ మిల్లర్ 91 ఏసీకేలు సీఎంఆర్ డెలివరీ చేయాల్సి ఉండగా 16 ఏసీకేలు అంటే కేవలం 17.55 శాతం మాత్రమే డెలివరీ చేశారు. మరో రా రైస్ మిల్లర్ 21, ఇంకో ముగ్గురు మిల్లర్లు 25 శాతం, నలుగురు మిల్లర్లు 31 నుంచి 35 శాతం లోపు సీఎంఆర్ డెలివరీ చేశారు. అయితే తక్కువగా సీఎంఆర్ డెలివరీ చేసిన రైస్ మిల్లుల్లో ప్రభుత్వం కేటాయించిన ఖరీఫ్ ధాన్యం 100 శాతం ఉన్నట్టా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం రబీ సీజన్ కు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు జరపటానికి సిద్ధమవుతున్న అధికారులు ఆయా రైస్ మిల్లుకు కేటాయించిన 2024- 25 ఖరీఫ్ ధాన్యం నిల్వలు ఉన్నాయా లేదా అనేది ఫిజికల్ వెరిఫికేషన్ చేసిన తర్వాతే రబీ ధాన్యం కేటాయింపులపై నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై పౌరసరఫరాల సంస్థ భూపాలపల్లి జిల్లా మేనేజర్ 'అక్షరదర్బార్' తో మాట్లాడుతూ రైస్ మిల్లుల్లో గత ఖరీఫ్ ధాన్యం నిల్వలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

## రేపు భూభారతిపై అవగాహన

అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూభారతిపై శుక్రవారం మండలంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు స్థానిక తహసిల్దార్ పి లక్ష్మీరాజయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పాత్రపురం గ్రామంలోని రైతు వేదికలో ఉదయం 11:30 గంటలకు అవగాహన కార్యక్రమం ఉంటుందని, భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యే ఈ కార్యక్రమానికి రైతులు తప్పక హాజరు కాగలరని కోరారు.



## కర్రెగుట్ట ఆపరేషన్‌లో

# తెలంగాణ ప్రమేయం లేదు

- కూంబింగ్‌లో ఛత్తీస్ గడ్, కేంద్ర పారామిలటరీ బలగాలు
- ఈ ఏడాది 250 మంది మావోయిస్టుల లొంగుబాటు
- అండర్ గ్రౌండ్‌లో ఇంకా 95 మంది
- మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి

అక్షరదర్బార్, హన్మకొండ: తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టల్లో జరుగుతున్న ఆపరేషన్‌లో తెలంగాణ ప్రమేయం లేదని మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఛత్తీస్ గడ్, కేంద్ర పారామిలటరీ బలగాలు అక్కడి ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయని




తెలిపారు. కర్రెగుట్టల్లో జరుగుతున్న ఆపరేషన్‌కు సంబంధించిన ఎలాంటి సమాచారం తమ దగ్గరలేదని అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్‌కు ఛత్తీస్‌గఢ్ అధికారులు వచ్చి వెళ్తున్నారని చెప్పారు. కానీ తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మావోయిస్టులు హింసాయుతమైన పంథా వీడాలని, శాంతియుతంగా లొంగిపోవాలని కోరుతున్నామన్నారు. సరెండర్లను ప్రోత్సహించాలనేదే తమ లక్ష్యమని వెల్లడించారు. లొంగుబాట్లను మాత్రమే ప్రోత్రహిస్తున్నామని చెప్పారు. తెలంగాణ నుంచి 95 మంది మావోయిస్టులు అండర్ గ్రౌండ్‌లో ఉన్నారని మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో తాజాగా 14 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయిన సందర్భంగా ఐజీ చంద్రశేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈఏడాదిలో 250 మంది వరకు మావోయిస్టుల లొంగిపోయినట్లు చెప్పారు. మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని కోరుతున్నట్లు తెలిపారు.





# మావోయిస్టుల లొంగుబాట..

- ఓవైపు తీవ్ర నిర్బంధం.. మరోవైపు అనారోగ్య సమస్యలు
- 'ఆపరేషన్ కగార్' దెబ్బతో అంతర్మథనం
- జన జీవనంలోకి దళ సభ్యులు, పలువురు అగ్రనేతలు
- గత నెలలో ములుగు ఎస్పీ ఎదుట లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు కటకం సుదర్శన్ భార్య పద్మ
- సత్యనారాయణ ప్రొటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ వంజెం కేషా..
- ఇవాళ వరంగల్‌లో ఐజీ ఎదుట మరో 14 మంది..
- జిల్లా పోలీసుల ఎదుట 8 నెలల్లో 66 మంది సరెండర్..

అక్షరదర్బార్, వరంగల్: ఓవైపు తీవ్ర నిర్బంధం, మరోవైపు అనారోగ్య సమస్యలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న మావోయిస్టులు లొంగుబాట పడుతున్నారు. దశాబ్దాల ఉద్యమ చరిత్ర గల మావోయిస్టులకు కొంతకాలంగా కోలుకోలేని ఎదురు దెబ్బలు తగులుతూనే ఉన్నాయి. ఒక్కో ఎన్‌కౌంటర్లో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. ఛత్తీస్‌గఢ్ లాంటి పూర్తి పట్టున్న ప్రాంతాలుసైతం పోలీసుల చేతిలోకి వెళ్లిపోతున్నాయి. దీంతో ఏళ్ల తరబడి ఆయుధాలతో అడవుల్లో పోరాడిన అజ్ఞాత దళ సభ్యులు, కీలక నేతలు కొందరు జన జీవనంలో కలుస్తున్నారు. రాష్ట్ర సరిహద్దులు దాటి పొరుగు



రాష్ట్రంలోని పోలీసు అధికారుల ఎదుటు సరెండర్ అవుతున్నారు. తాజాగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 14 మంది మావోయిస్టులు లొంగిపోయారు.

### ఫిబ్రవరిలో గంగక్క, వంజెం కేషా..

దివంగత మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కటకం సుదర్శన్ భార్య, దండకారణ్యం స్పెషల్ జోన్ డివిజనల్ కమిటీ సభ్యురాలు పుల్సం పద్మ అలియాస్ ఊరే అలియాస్ గంగక్క ఫిబ్రవరి 25న ములుగు ఎస్పీ శబరీష్ ఎదుట లొంగిపోయారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం గ్రామానికి చెందిన పద్మ 1998లో సీపీఐ(ఎంఎల్) పీడబ్ల్యూజీలో చేరి పలు దళాల్లో వివిధ హోదాల్లో పని చేశారు. 27 ఏళ్ల అజ్ఞాత జీవితాన్ని విడిచి 52 ఏళ్ల వయసులో జనజీవన స్రవంతిలో కలిశారు. అలాగే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారాయణ అలియాస్ కొసా ప్రొటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ వంజెం కేషా, అలియాస్ జెన్నీ వరంగల్ పోలీసు కమిషనర్ ఎదుట ఫిబ్రవరి 21న లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లా పామేడ్ మండలం రాసపల్లికి చెందిన వంజెం కేషా మావోయిస్టు పార్టీలో 2016లో పామేడ్ లోకల్ స్కాడ్ దళంలో చేరారు.

### 8 నెలల్లో 66 మంది..

2024లో తెలంగాణ పోలీసుల ఎదుట మొత్తం 41 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ఒకరు స్పెషల్ జోనల్ కమిటీ, ఒకరు స్టేట్ కమిటీ సభ్యుడు కాగా 16 మంది ఏరియా కమిటీ సభ్యులు. మిగిలినవారు పలు కేడర్లకు చెందిన వారు. 85 మంది మావోయిస్టులను తెలంగాణ పోలీసులు అరెస్టు చేశారు. ఉమ్మడి జిల్లాలో గడిచిన 8 నెలల్లో 42 మంది మావోయిస్టులు లొంగిపోగా.. ఇవాళ మరో 14 మంది సరెండర్ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే పునరావాసం, తక్షణ ఆర్థికసాయం, రికార్డులకు ఆకర్షితులై జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు వస్తున్నట్లు తెలుస్తోంది.

### 14 మంది లొంగుబాటు

నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన 14 మంది సభ్యులు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మల్టీ జోన్ -1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, సీపీ సన్‌ప్రీత్ సింగ్ ఎదుట లొంగిపోయారు. హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని వివిధ హోదాలో పనిచేస్తున్న ఏరియా కమిటీ సభ్యులు (ACM) 2, పార్టీ సభ్యులు (PM) 7, మిలిషియా కమాండర్ 1, మిలిషియా సభ్యులు 4, మొత్తం 14 మంది పోలీసులకు సరెండర్ అయ్యారు. లొంగిపోయిన వారిలో.. గాలికొండ ఏరియా కమిటీ సభ్యుడు మడవి అంద అలియాస్ రాజేష్, కేంద్ర కమిటీ సభ్యుడు గాజర్ల రవికి చెందిన ప్రొటెక్షన్ టీంలో పనిచేసిన ఏరియా కమిటీ సభ్యురాలు సోడి కోసి, మరకం హిడుమే, మడకం జోగి, పోడియం భూమిక, సోడి బుద్రి, మడవి పూజే, హేమ్లా సోను, సోడి రమేష్‌తోపాటు మిలిషియా సభ్యులుగా పని చేసిన అట్టం బుద్ర, కోవాసి ఇడుమ, కోర్సా లాలు, హేమ్లా సుక్కు, కోర్సా సుక్కు ఉన్నారు.

### పోలీసుల ఆపరేషన్ చేయూత..

మావోయిస్టుల కట్టడి కోసం తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ కమిషనరేట్ పోలీసులు గట్టి నిఘాపెట్టారు. దీనికి తోడు అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులను రప్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం జిల్లాల వారిగా "పోరు కన్నా ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి" "ఆపరేషన్ చేయూత " వంటి కార్యక్రమాలకు పోలీస్ శాఖ శ్రీకారం చుట్టింది. ములుగు ఎస్పీ శబరీష్ నేరుగా రంగంలోకి దిగి మావోయిస్టుల కుటుంబాలతో మాట్లాడారు. అజ్ఞాత జీవితంలో కలిగే నష్టాలను వివరించి, లొంగిపోతే సహకరిస్తామంటూ స్పష్టంచ ేశారు. ఈక్రమంలోనే సరిహద్దున ఛత్తీస్‌గఢ్‌లో యుద్ధమేఘాలు కమ్ముకుంటుంటుండటంతో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోతున్నట్లు సమాచారం.



## సాయిబాబా ఆలయంలో

# మహా అన్నదానం

అక్షర దర్బార్, మరిపెడ : మున్సిపల్ కేంద్రంలోని సుప్రసిద్ధమైన సాయిబాబా మందిరం లో గురువారం ఆలయ అర్చకులు యదల పురం రవీంద్ర చారి ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు సామూహిక హారతి, కీర్తన చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో మహా అన్నదానం నిర్వచించారు. ఆలయంలో ప్రతి గురువారం అన్న దానం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వేంపటి లక్ష్మీ నారాయణ తెలిపారు.

## వెలుగు సమాఖ్య ఉద్యోగుల

# బదిలీలకు రంగం సిద్ధం

అక్షర దర్బార్,మొగళ్లపల్లి: గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖలో విధులు నిర్వహిస్తున్న వెలుగు మహిళా సమాఖ్య ఉద్యోగుల బదిలీలకు రంగం సిద్ధమైనట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. దీంతో 10 సంవత్సరాల తర్వాత సెర్ఫ్ లో సాధారణ బదిలీలు జరుగనున్నాయి. తెలంగాణ రాష్ట్ర పరిధిలో సుమారు సెర్ఫ్ పరిధిలో 3,974మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారంతా పది సంవత్సరాలుగా బదిలీలు లేకపోవడంతో బదిలీ ప్రక్రియ చేపట్టాలని పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఉద్యోగుల అభ్యర్థన మేరకు బదిలీలకు ప్రభుత్వ సోమవారం ఆమోదం తెలిపి జీవో జారీ చేసింది చాలా మంది సిబ్బంది ఒకే చోట పాతుకుపోవడంతో.. పనుల్లో వేగం పెంచేందుకు బదిలీలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే ప్రభుత్వం సెర్ఫ్ ద్వారా ఇందిరా మహిళా శక్తి పాలసీ అమలు చేస్తుంది. మహిళా సంఘాలను స్వయం ఉపాధి నుంచి ఉపాధి కల్పన, సంపద సృష్టి దిశగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఈ ప్రక్రియ వేగవంతం కోసం బదిలీలు ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తుంది.

# సోదా రామకృష్ణ పరామర్శ..



అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రామిని శ్రీశైలం బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా గురువారం పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోద రామకృష్ణ పరామర్శించారు.ఆయనవెంట 20వ వార్డు కాంగ్రెస్ నాయకులు బొచ్చు శ్రీనివాస్, బొచ్చు సాల్మన్, రేండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సభకు తరలిరావాలి

**పరకాల మాజీ ఎంపీటీసీ సాయి తిరుపతిరెడ్డి**



అక్షర దర్బార్, పరకాల : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు భారీగా తరలిరావాలని పరకాల మాజీ ఎంపీటీసీ చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ పోరాడి తెచ్చుకున్న తెలంగాణ, మోసపూరిత కాంగ్రెస్ చేతుల్లో పడి ఆగమైపోతున్నదని, వారి పాలనను ఎండగట్టి తెలంగాణను కాపాడుకునే దశలో ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీగా జనాలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని పదేండ్ల కేసీఆర్ పాలనలో అన్నిరంగాల్లో దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27న ప్రతి ఒక్కరు గులాబీ జెండాతో సభకు కదలాలని కోరారు.

# వేసవి సెలవులు.. పిల్లలు భద్రం..

**పిల్లల కదలికలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి**

**మొగుళ్ళపల్లి ఎస్సై అశోక్**



అక్షర దర్బార్,మొగుళ్లపల్లి : వేసవి సెలవుల నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లల కదలికల పట్ల అప్రమత్తంగా ఉండలని మొగుళ్ళ పల్లి ఎస్సై అశోక్ సూచించారు. వేసవి సెలవుల్లో ఈత, మోటారు సైకిల్ రైడింగ్, మండే ఎండలు చిన్నారులకు ముప్పు తెప్పిస్తాయని, సరదాగా ఈత నేర్చుకోవడానికి వెళ్లి మృతి చెందుతూ తల్లిదండ్రులకు కడుపు కోత మిగుల్చుతున్నారని అన్నారు. ఖాళీ సమయాల్లో ఇంటిపట్టున ఉండే పిల్లలకు ఇంటి పనిలో సాయం చేసే అలవాటు నేర్పించాలని సూచించారు.



# భూభారతి రైతులకు వరం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: భూభారతి చట్టం పేదలకు వరం లాంటిదని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం మొగుళ్ళ పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా భూ భారతి చట్టం యొక్క అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లో పభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చిన ట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్డ్ సర్వే యర్ ద్వారా హద్దులు తో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసుపుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళ డానికి అవకాశం కల్పించి నట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయ డానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. గ్రామ పహణి కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ధరణి వచ్చిన తరువాత పహణిలో నమోదులు జరగలేదని తెలిపారు. 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి, గత 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12-10-2020 నుండి 10-11-2020 మధ్య కాలంలో క్రమబద్దీకరణ కోసం సన్న చిన్నకారు రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ ప్రకారం భూ హక్కులు జారీ చేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రవి, తహశీల్దార్ సునీత, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్ వాడీ కేంద్రంలో స్కూల్ డే కార్యక్రమం

అక్షర దర్బార్,చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని క్రోసూరు పల్లి అంగన్వాడి సెంటర్లో టీచర్ సుజాత ఆధ్వర్యంలో అంగన్వాడి స్కూల్ డే ప్రోగ్రామ్ నిర్వహించారు. కార్యక్రమంలో జానపద కళాకారులు పుల్ల ప్రతాప్ పిల్లలకు ప్రొగ్రెస్ కార్డ్స్, బహుమతులను అందజేసి మాట్లాడారు. తమ పిల్లలు అంగన్వాడీకి పంపడం వల్ల చురుగ్గా ఉంటున్నారని అన్నారు. టీచర్ సంధ్యారాణి మాట్లాడుతూ.. పిల్లలను అంగన్వాడీ స్కూల్ కి పంపడం వల్ల ఆటపాటలతో విద్య నేర్పుతామని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రంలో ఏఎన్ఎం జయలత, ఆశ కృష్ణవేణి, కోమల, వీవోఏ ఆయా విజయ, వెలుగు స్కూల్ టీచర్ ప్రమీల, తల్లులు భవాని, ప్రనుషా, శ్రావికా, కోమల, సునిత, రవళిక పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో చేరికలు

- కాంగ్రెస్ పార్టీలో చేరిన పొనుగోటి, రాజేష్ నాయక్
- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆధ్వర్యంలో..
- పార్టీలోకి ఆహ్వానించిన టీ పీసీసీ చీఫ్

అక్షర దర్బార్, తొర్రూరు : పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మన్, నియోజకవర్గ నాయకుడు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర రావు సుమారు 500 మంది కార్యకర్తలతో కలిసి గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులలో తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్, రాయపర్తి మాజీ ఎంపీపీ కంజర్ల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీలు సోమ్లా నాయక్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ సురేష్ నాయక్, రాజేందర్, భోజ్యా, శ్రీను, నరేష్, పద్మ, యాకేందర్, రవి నాయక్, కృష్ణమూర్తి, నరసింహ నాయక్, మైనారిటీ నాయకులు అన్వర్, యూత్ నాయకుడు రాజు, అశోక్, నెహ్రు నాయక్, మహిళ విభాగం నుంచి అనుజా, అనిత, విమల తదితరులు ఉన్నారు.

# పహల్గామ్ అమరులకు నివాళి




అక్షర దర్బార్, నర్సంపేట : పహల్గామ్ ఉగ్ర దాడిలో మృతి చెందిన అమరులకు నివాళిగా గురువారం నర్సంపేటలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎంఏ నర్సంపేట అధ్యక్షులు వీఎం జేయుడు. నర్సంపేట మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, వైద్యులు రవికృష్ణ , రాజేష్, మనోజ్ లాల్, మోహన్, రాంచందర్,జన విజ్ఞాన వేదిక సభ్యులు ఇంద్రసేనారెడ్డి, పెండెం భాస్కర్ కూతురు వీరారెడ్డి పెరుమాండ్ల రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, శ్రీకాంత్ , జగన్ వీరభద్రరావు, సుధాకర్, భాస్కర్, ఒలిగే నర్సింగరావు, సుమంత్ తదితరులు పాల్గొన్నారు

### దామెరలో కొవ్వొత్తుల ర్యాలీ

అక్షర దర్బార్, పరకాల : పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు నివాళులర్పిస్తూ దామెర మండల బీజేపీ అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు, ప్రధాన కార్యదర్శి గంగ సతీష్, జిల్లా దళిత మోర్చ ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షులు గోవిందు రవి కుమార్, శక్తి కేంద్రీ ఇన్చార్జి ఎక్కల దేవి రమేష్,నాయకులు బత్తిని సమ్మకోమూరు, కన్నె కొమురయ్య, నూకల రాజయ్య, సండేసారి సంతోష్ బాబు పాల్గొన్నారు.



# ముత్యం వెంకన్నకు పరామర్శ



అక్షర దర్బార్, మరిపెడ : జిల్లా బీఆర్ఎస్ నాయకులు ముత్యం వెంకన్న తండ్రి ముత్యం భిక్షం ఇటీవల చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లిలో మృతిచెందారు. గురువారం మృతుడి కుటుంబానికి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నవీన్ రావు, రాముడుగు అచ్యుత రావు పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



# ఉచిత అబాకస్ తరగతులు

అక్షర దర్బార్,మరిపెడ : విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీస్తూ మ్యాథమేటిక్స్ లో మరింత చురుగ్గా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ కేంద్రంలో ఉచిత అబాకస్ తరగతులు నిర్వహిస్తున్నట్లు దివ్య, హామీరలు తెలిపారు. వేసవి లో ఉచితంగా నిర్వహించనున్న ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# రజతోత్సవ సభను జయప్రదం చేయండి

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**ఎల్కతుర్తిలోని సభ ఏర్పాట్లు పరిశీలన**

**భద్రకాళీ ఆలయంలో ప్రత్యేక పూజలు**

అక్షరదర్బార్, హన్మకొండ: ఈనెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. రజతోత్సవ సభ ఏర్పాట్లను ఇవాళ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభ విజయవంతంకోసం నేతలకు దిశానిర్దేశం చేశారు. భద్రకాళీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభా ప్రాంగణంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. 16 నెలల్లోనే కాంగ్రెస్ చేతగాని పార్టీ అని తేలిపోయిందని విమర్శించారు. ప్రజలు అధికారం ఇచ్చినందుకు ప్రజాసేవ చేయాలని, హామీలు నెరవేర్చాలని, కానీ మా రజతోత్సవ పండుగను విమర్శిస్తే చూస్తూ ఊరుకోం ఖబర్దార్ అని హెచ్చరించారు. హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.






## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



అక్షర దర్బార్,తొర్రూరు : తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన ఘటన గురువారం మండలంలోని నాంచారి మదూరులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నాంచారి మడూరు గ్రామానికి చెందిన మాదాటి వీరస్వామి అనే గీత కార్మికుడు రోజు మాదిరిగానే ఉదయం తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో కాలుజారి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన హన్మకొండలోని గార్డియన్ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన గీత కార్మికుడి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## బీఆర్ఎస్ సభా ప్రాంగణాన్ని పరిశీలించిన నాగుర్ల

అక్షర దర్బార్, పరకాల : ఎల్కతుర్తిలోని బిఆర్ఎస్ పార్టీ సభ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. వారితో పాటు నాయకులు జెండా రాజేష్,కె. ఎన్.రావు, భాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కర్రెగుట్ట వార్

**వెయ్యి మంది మావోయిస్టులు.. 20 వేల బలగాలు!**

- కాల్పులతో దద్దరిల్లుతున్న కర్రెగుట్టలు
- బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్
- ఆరుగురు మావోయిస్టులు మృతి.
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం!
- భారీగా ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం
- అగ్రనేతలే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్
- హెలికాప్టర్లు, డ్రోన్ల సాయంతో జల్లెడ
- దండకారణ్యంలో పలు గ్రామాలకు రాకపోకల నిలిపివేత
- తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో యుద్ధమేఘాలు



అక్షరదర్బార్, ములుగు: ఛత్తీస్‌గఢ్ చరిత్రలో అతిపెద్ద యాంటీ నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోంది. బీజాపూర్ అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు, అగ్రనేతలు ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపడుతున్నాయి. దాదాపు వెయ్యి మంది మావోయిస్టులను సుమారు 20వేల మంది భద్రతా సిబ్బంది చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు బీజాపూర్ జిల్లా ధర్మతాళ్లగూడ అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఘటనా స్థలం నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. గతంలో ఎన్నడూ లేనంత భారీ స్థాయిలో కూంబింగ్ చేపడుతుండటంతో కర్రెగుట్టలనుంచి ఎప్పుడు ఎలాంటి సమాచారం బయటకు వస్తుందో అన్న ఉత్కంఠ నెలకొంది.

### అత్యంత అప్రమత్తంగా కూంబింగ్

గాలింపు చర్యల్లో డీఆర్జీ బస్టర్ ఫైటర్ కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్ సైనికులతోపాటు ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర పోలీసులు పాల్గొంటున్నట్లు సమాచారం. 48 గంటలుగా ఆ ఆపరేషన్ కొనసాగుతోంది. మందు పాతరలు అమర్చామని ఇప్పటికే మావోయిస్టులు లేఖ ద్వారా ప్రకటించారు. ప్రజలు ఎవరూ అటవీ ప్రాంతంలోకి రావద్దని హెచ్చరించారు. దీంతో గాలింపు అత్యంత అప్రమత్తంగా కొనసాగుతున్నట్లు సమాచారం. బుధవారం నాటికి 3వేల మందితో కూంబింగ్ చేపట్టగా గురువారం ఉదయం అదనంగా మరో 2 వేల మందిని రప్పించినట్లు సమాచారం, దీంతో 5 వేల మంది భద్రత సిబ్బంది కర్రెగుట్టల అటవీ ప్రాంతాన్ని చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. అయితే భద్రత బలగాల సంఖ్య 20 వేల వరకు ఉంటుందని పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తుండటం గమనార్హం. బస్తర్, అబూజ్‌మడ్ దండకారణ్యంపై హిడ్మాకు పూర్తి అవగాహన ఉండటంతో అతడి టార్గెట్‌గానే ఆపరేషన్ చేపట్టినట్లు సమాచారం.

### అగ్రనేతలే లక్ష్యంగా..

బీజాపూర్ జిల్లా ఉసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే కర్రెగుట్టల కేంద్రంగా అగ్రనేతలు, మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారనే పక్కా సమాచారంతో కేంద్ర పారా మిలిటరీ బలగాల నేతృత్వంలో ఛత్తీస్‌గఢ్ పోలీసులు ఈ భారీ ఆపరేషన్ చేపట్టినట్లు సమాచారం. కర్రెగుటల్లో దాదాపు వెయ్యి మంది మావోయిస్టులు దాగి ఉన్నారని, అగ్రనేత హిడ్మా నేతృత్వంలో వీరంతా అక్కడకు చేరినట్లు తెలుస్తోంది. వీరిలో కమాండర్ స్థాయి నేతలు, మావోయిస్టు అగ్ర నాయకులు ఉన్నట్లు సమాచారం వచ్చింది. దీంతో ఈ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. భీమవరంపాడు, పూజారికాంకేర్, పామేడు అటవీ ప్రాంతంలో కాల్పుల మోత మోగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కూంబింగ్ నేపథ్యంలో కర్రెగుట్ట దండకారణ్యంలో పలు గ్రామాలకు పోలీసులు రాకపోకలను నిలిపివేయడంతోపాటు ప్రజలెవరూ ఇండ్లనుంచి బయటకు రావొద్దని సూచించినట్లు సమాచారం.

# ఉగ్రవాదులను శిక్షించాలి

**ముస్లిం నాయకులు జలీల్, అమీర్**

**తొర్రూరులో ముస్లింల భారీ ర్యాలీ**

అక్షర దర్బార్,తొర్రూరు : పర్యాటక ప్రాంతమైన ఫహల్ గామ్ ప్రాంతానికి విచ్చేసిన హిందువు యాత్రికులపై దాడి చేసిన పాకిస్తాన్ ముస్కరులను శిక్షించాలని తొర్రూరు ముస్లిం నాయకులు, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎండి. జలీల్, ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి. అమీర్ లు అన్నారు. హిందువులపై దాడిని నిరసిస్తూ... ముస్లిం నాయకులు జలీల్, అమీర్ ల ఆధ్వర్యంలో ముస్లింలు జాతీయ జెండాలతో మసీద్ నుండి గాంధీ విగ్రహం మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంయుక్తగా మాట్లాడుతూ... హిందువులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దాడిని తమ ముక్తకంఠంతో ఖండిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం ఈ కన్వింపు చర్యలకు పాల్పడిన పాకిస్తాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రశాంతంగా ఉండే ప్రాంతాల్లో ముష్కరులు దాడులకు పాల్పడడం విచారకరమని మండిపడ్డారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలకు వేళాయే..

- ఈనెల 29 నుండి భద్రకాళి ఆలయంలో బ్రహ్మోత్సవాలు
- మే10 వరకు వైభవంగా నిర్వహణ
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత



అక్షరదర్బార్, హన్మకొండ: హన్మకొండలోని చారిత్రక భద్రకాళి దేవస్థానంలో భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 29 నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. తొలి రోజు మంగళవారం ఉదయం 9 గంటల నుంచి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈమేరకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని ఇవాళ ఆలయ అర్చకులు, అధికారులు హన్మకొండలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం బ్రోచర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య, గౌరవ సలహాదారు ఈ.వి. శ్రీనివాస్ రావు, మునిసిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.